సామాన్యుడి గొంతుకగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 140 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 09 అక్టోబర్ 2025 | పేజీలు : 4

'లోక' కళ్యాణి 4






## స.హ చట్టంపై అవగాహన అవసరం

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

2 లో

టిక్..
టిక్..
టిక్...!



# మరికొన్ని గంటల్లోనే..!

- స్థానికంపై హైటెన్షన్
- బీసీ రిజర్వేషన్లపై సందిగ్ధం
- మధ్యాహ్నం 2.15 గం.లకు హైకోర్టు విచారణ
- ఎన్నికల నోటిఫికేషన్‌పై స్టేకు నిరాకరణ
- 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్..?

రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై హైటెన్షన్ కొనసాగుతోంది. ఓవైపు ఈనెల 9న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ఎన్నికల సంఘం అడుగులు వేస్తుంటే.. మరో వైపు హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ కొనసాగుతోంది. బుధవారం కొనసాగిన విచారణ గురువారానికి వాయిదా పడింది. నేడు మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో ఏం జరుగుతుందోనని రాజకీయవర్గాలు టెన్షన్‌లో ఉన్నాయి. - మన చౌరాస్తా, హైదరాబాద్

SRIRAMA TRANSPORT
TRUSTED GOODS CARRIER - ON TIME, EVERY TIME

Kemidi Ramesh
9849146698

OUR SERVICES

- All Goods Vehicle
- Mini Goods Carrier
- 24x7 Transport Service
- House Shifting, Packers & Movers

# స.హ చట్టంపై అవగాహన ఉండాలి

- జిల్లాస్థాయి అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం
- అవగాహన ఉంటే చాలు.. సమాచారం ఇవ్వడం సులవు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్స హించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు ( ఆర్టిఐ ) చట్టం, 2005 పైన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తు న్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగం గా బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లో అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభిం చిందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారు లు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ఆర్టిఐ కి సంబందించిన దర ఖాస్తు లని పరిష్కరించడంలో ఇప్పటివరకు అన్ని శాఖల అధికారులు బాగా పని చేయడం వల్ల జిల్లా ముందజలో ఉందన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క అప్లికేషన్ పెండింగ్ లో లేదని.. ముమ్ముందు కూడా ఇలాగే ఎప్పటికప్పుడు ఆర్టిఐ అప్లికేషన్ లను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొం దుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభమన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్టిఐ జిల్లా నోడల్ అధికారి సుహాసిని, ఆర్డీవో గోపీ రామ్, జెడ్పి సీఈవో మాధురి షా,కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్,అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ మారం లక్ష్మీనారాయణ మృతి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ మున్సి పల్ కౌన్సిలర్ మారం లక్ష్మీనారా యణ ( 94) ఈరోజు ఉదయం తె ల్లవారుజామున మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అస్వస్థతతో ఉండి హైదరాబాదు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ అక్టోబర్ 8 ఉదయం తెల్లవారుజామున ఐదున్నర గంటలకు తుది శ్వాస విడిచారు. దివంగత లక్ష్మీనారాయణ జనగామ పురపాలక సంఘం ఏర్పడిన తర్వాత రెండవ కౌన్సిల్లో సభ్యునిగా ఎన్నికయ్యారు అప్పటి చైర్మన్ వెన్నం వెంకట నరసింహారెడ్డికి సన్నిహితు లలో ఒకరిగా ఉండే వీరు పట్టణ అభివృద్ధిలో తన వంతు భాగస్వామ్యం వహించారు. సామాజిక స్పృహ కలిగిన లక్ష్మీనారాయణ లయన్స్ క్లబ్ జనగామ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు 1976లో క్లబ్ ఆవిర్భావం నుండి సభ్యునిగా కొనసాగిన వీరు అధ్యక్షుని వరకు బాధ్యతలు నిర్వహించారు. లయన్స్ సంస్థలో జీవిత సభ్యునిగా చేరారు. దివంగత లక్ష్మీనారాయణకు ముగ్గురు సోదరులు డాక్టర్ మారం లక్ష్మయ్య, మారం విజయకుమార్, మారం ఉపేందర్, కాగా ఆయనకు నలుగురు కుమారులు నరసింహమ్ , శ్రీనివాసు, ప్రవీణ్, రవి. ఒక కూతురు ఉన్నారు. సంతాపం తెలిపిన వారిలో లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి. లవకుమార్ రెడ్డి , కన్న పరశురాము లు, మాజీ కౌన్సిలర్ లు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ధర్మపురి శ్రీనివాస్, పోకల లింగయ్య, ఎర్రమల్ల సుధాకర్ పుర ప్రముఖులు ఫజ్జూరి గోపయ్య, జయహరి, లక్ష్మి నర్సయ్య, నాగబండి రవీందర్, రామిని శ్రీనివాసులు, బుద్ద రమేశ్, అల్లాడి ప్రభాకర్ రావు, పబ్బ చంద్రశేఖర్ తదితరులున్నారు.

### కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ సభ్యుల సంతాపం

మారం లక్ష్మీనారాయణ మృతి పట్ల జనగామ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియే షన్ సంతాపం ప్రకటించింది. అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు బడుగు ఆం జనేయులు, ప్రధాన కార్యదర్శి బుక్క బాల భరద్వాజ్, కోశాధికారి కొలుపుల యాదగిరి తదితరులు లక్ష్మీనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు.

## రూ.20లక్షల విలువైన గంజాయి పట్టివేత

**బెంగాల్‌కు చెందిన ఇద్దరు నిందితుల అరెస్టు**




**హనుకొండ, మన చౌరాస్తా :** రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని కేయూసీ పోలీసులు పట్టుకున్నారు. గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేస్తూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పట్టుబ డ్డారు. హనుమకొండ ఏసీపీ పీ నర్సింహారావు కేసు వివరాలు వెల్లడించారు. రూ.20 లక్షల 50 వేల విలువ చేసే గంజాయిని ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పక్క సమాచారంతో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. నిందితులు రాను హోస్సైన్ గత నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామం నుండి గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్ దగ్గర నుండి తన వద్ద ఉన్న డబ్బులతో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూలీల అడ్డ వద్ద అమ్మేవాడని తెలిపారు. దీంతో తనకు అధిక లాభం రావడంతో అట్టి డబ్బులను జల్సాలకు ఖర్చు చేసుకున్నాడని, ఇట్టి విషయాన్ని తన చిన్ననాటి స్నేహితుడు అయిన నిందితుడు నూర్ మహమ్మద్ మియాకి తెలియజేసి మనమిద్దరం గంజాయి ట్రాన్స్ పోర్ట్ చేసి అమ్మితే అధిక డబ్బులు సంపాదించవచ్చునని అనుకున్నారని, వీరిద్దరూ కలసి గత నెలలో చెరో ఒక లక్ష రూ పాయలను రెడీ చేసుకొని గంజాయి అమ్మే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి లగేజ్ బ్యాగులలో ఎవ్వరికీ అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని ఈనెల 4న కోచ్ బేహార్ రైల్వే స్టేషన్ లో సికింద్రాబాద్ కు వెళ్ళే రైలు ఎక్కి వస్తుండగా వీరిద్దరూ పోలీస్ వారిని చూసి భయపడి ఈనెల 6న మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి అక్కడ నుండి బస్సులో హనుమకొండ బస్ స్టేషన్ కు వచ్చారని, మంగళవారం హైవే లొకేషన్ చూసుకొని ముచ్చెర్ల క్రాస్ వద్ద దిగి సికింద్రాబాద్ కు వెళ్ళుటకు లారీలు అపే క్రమంలో వారిని పట్టుకొని అదుపులోకి తీసుకొని గంజాయి సీజ్ చేసినట్లు తెలిపారు. వారి దగ్గర మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేసి రిమాండ్ తరలించామని తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ కేయూసీ పీఎస్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ను, ఎస్సై ఎ కళ్యాణ్ కుమార్ ను పెట్రోలింగ్ పోలీసులను ఏసీపీ అభినందించారు.



## ఆర్టీసీ సిబ్బంది నిజాయితీకి నిదర్శనం

**ప్రయాణికురాలి బ్యాగ్ను సురక్షితంగా తిరిగి అందజేత**

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షి తంగా చేర్చడమే కాకుండా వారి విలువైన వస్తువులను కూడా రక్షిస్తున్న ఆర్టీసీ సిబ్బంది నిజాయితీకి మరోసారి నిదర్శనం నిలిచింది. సిద్దిపేట నుండి హనుమకొండకు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మహిళా ప్రయాణికు రాలు శోభారాణి తన నాలుగు తులాల బంగారం, బట్టలతో కూడిన బ్యాగును మర్చిపోయింది.హనుమకొండ పెట్రోల్ బంక్ వద్ద దిగిన అనంతరం బ్యాగ్ మర్చిపోయిందని గుర్తించిన ఆమె స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వెంటనే ఆర్టీసీ అధికారులను సమాచారం అందించారు. ఆర్టీసీ అధికారులు బస్సు నంబర్ TG 36 Z 0102 డ్రైవర్ మల్లయ్య, కండక్టర్ శంకర్లను అప్రమత్తం చేసి, హు స్నాబాద్ బస్టాండ్ వద్ద బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆర్టీసీ అధికారులు మహిళకు సమాచారం అందించి, హుస్నాబాద్ బస్టాండులో సురక్షితంగా బ్యాగును ఆమెకు తిరిగి అందజేశారు. బంగారం, బట్టలతో కూడిన బ్యాగ్ను నిజాయితీగా తిరిగి అందజేసిన హుస్నాబాద్ ఆర్టీసీ కంట్రోలర్ లకావత్ హరి, సెక్యూరిటీ సిబ్బంది లకావత్ వెంకటేష్, మహేందర్లకు శోభారాణి ధన్యవాదాలు తెలిపారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం గౌరాయిపల్లి గ్రామానికి చెందిన మాట్ల బాలయ్య కుమారుడు మాట్ల సాయి గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 3 రోజుల కిందట మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి పరా మర్శించడం జరిగింది .మృతుడి కుటుంబానికి BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఏ ఆపద ఉన్న నేనున్నాను అని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు మరియు BRR ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మన చౌరాస్తా :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ప పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## ల్యాండ్ పూలింగ్‌పై రైతులతో సమావేశం

### పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల, ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, మన చౌరాస్తా :** వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్) పరిధిలో పట్టా అండ్ అసైన్డ్ భూముల అభివృద్ధి కోసం ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించుటకు సంబంధించిన చర్చలు బుధవారం నాడు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) సమావేశ మందిరంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆరేపల్లి గ్రామానికి చెందిన రైతులతో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా వైస్ చైర్మన్ ఛాహత్ బాజ్‌పాయ్, పీవో అజిత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ప్రొజెక్టర్ సాయంతో ఇన్నర్ రింగ్ రోడ్ వచ్చే ప్రాంతాలను చూపిస్తూ, ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో జరిగే అభివృద్ధి, దాని ప్రయోజనాలను అధికారులు వివరించారు. రైతుల్లో నెలకొన్న అనుమానాలు, భయాలు తొలగించే విధంగా సవివరంగా అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "రైతుల నుండి సేకరించే భూములను న్యాయమైన విధానంలో అభివృద్ధి చేస్తాం. ప్రతి రైతుకు నష్టం కాకుండా లాభం చేకూరేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని హామీ ఇచ్చారు. రైతులు మాట్లాడుతూ... నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారు. కాగా, గత బీఆర్ఎస్ హయాంలోనూ ల్యాండ్ పూలింగ్ అంశం తీవ్ర వివాదాస్పదమైంది. రైతుల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో అప్పటి ప్రభుత్వం విరమించుకుంది.



## బచ్చన్నపేటలో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రెన్యూర్స్ (ఎస్.ఓ.డి.ఇ.ఎస్) సహకారంతో బచ్చన్నపేట మండల కేంద్రంలో డిజిటల్ లైబ్రరీ సెంటర్ను ప్రారంభించారు. ఈ సెంటర్ను నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్వర్లు తన తల్లిదండ్రులు చంద్రమౌళి, శంకరమ్మల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు మరియు పాఠకులకు సులభంగా విజ్ఞానం అందించడమే డిజిటల్ లైబ్రరీ లక్ష్యమని అన్నారు. బుక్స్, స్టడీ మెటీరియల్స్, వీడియోస్ వంటి పాఠ్య వనరులు ఒక్క క్లిక్తో లైబ్రరీలో అందుబాటులో ఉండేలా ఈ సెంటర్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. బచ్చన్నపేట మండల పరిధిలోని విద్యార్థులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక నెల వ్యవధిలో 20 గంటల కోర్సులు అతి తక్కువ రుసుముతో అందుబాటులో ఉన్నాయని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఢిల్లీ (ఎస్.ఓ.డి.ఇ.ఎస్) సంస్థ తరపున సర్టిఫికెట్లు జారీ చేయబడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో రాపెల్లి జ్యోతి, ప్రసాద్, పురాణం శ్రీనివాస్, శివకుమార్, శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గవాయ్పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ



**చేర్యాల, మన చౌరాస్తా :** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే ఇక దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఓ కేసు నిమిత్తమై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై భాద్యత గల అడ్వకేట్ తన వృత్తి కే కలంఖం కలిగేలా అనూహ్యంగా సనాతన ధర్మాన్ని కించపరుస్తున్నావంటూ చెప్పు చూపిస్తూ విసరడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తి తన సనాతన ధర్మం పై జస్టిస్ గవాయ్ ఏదైనా ఇబ్బంది కలిగించివుంటే చట్టప్రకారంగా కోర్టులోనే పిటిషన్ వేసి పోరాడాలే కానీ ఇలా మూర్ఖంగా తన సనాతన బుద్ధి తో చట్టాలను తుంగలో తొక్కుతూ,దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఈ విధంగా దాడికి పూనుకోవడం సరికాదన్నారు. భారత న్యాయవ్యవస్థకే అవమానం అని అన్నారు. సుప్రీంకోర్టులో ఇంత జరిగినా కానీ మిగతా కేసు విషయంపై మీ వాదనలు వినిపించండి అంటూ లాయర్లకు సూచిస్తూ ఇలాంటివి నాపై ఏమాత్రం ప్రభావితం చేయవని చెప్పడం అంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ కి చట్టం పట్ల,విధి నిర్వహణ పై గొప్ప నిబద్ధత ఉంది అనేది స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఉన్నత న్యాయస్థానంలో నల్లకోర్టు ధరించి పని చేస్తున్న మీరు న్యాయవ్యవస్థనె గంగలో కలిపారని మీలాంటి వాళ్ళను కోర్ట్ మెట్లు ఎక్కే అర్హత కోల్పోయారని మీలాంటి వాళ్ళు సభ్యసమాజానికి చీడపురుగు లాంటి వారని విమర్శించారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే దాడికి పాల్పడిన వ్యక్తి ని కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## తహసీల్దార్ ఆఫీస్ ముందు సీపీఎం నాయకుల ధర్నా

**చేర్యాల, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీ, మొండి చింత కాలనీలో ఉన్న ప్రజలకు ఆ కాలనీలోనే రేషన్ సరుకులు ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు బుధవారం రోజున CPM పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు బండకింది అరుణ్ కుమార్ మాట్లాడుతూ, గత నలభై సంవత్సరాలు గా మొండి చింత కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీల ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని ఆయన అన్నారు,కానీ ఈ రోజు వరకు ఆయా కాలనీలలో కనీస వసతులను ప్రభుత్వం ఏర్పాటు చేయ లేదని ఆయన ఎద్దేవ చేశారు. డీలర్ లేకపోవడంతో కాలనీ ప్రజలంతా ఊర్లోకి నాలుగు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకున్నారని ఆయన తెలిపారు,ప్రభుత్వాలు మారిన ఈ సమస్య తీరటం లేదని,ఈ రెండు కాలనీల్లో దాదాపు 80 ఇండ్లు ఉన్నాయని, 100 రేషన్ కార్డు దారులు ఉన్నారని, వారికి రేషన్ డీలర్ ను ఏర్పాటు చేసి కాలనీలోనే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని అయన డిమాండు చేశారు. అనంతరం కాలనీ ప్రజలు, సిపిఎం నాయకుల కలిసి ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పోలోజు శ్రీహరి, రాళ్లబండి భాస్కర్ , ఇప్పకాయల శోభ, తుమ్మలపల్లి అనిల్ కుమార్, మెర్గోజ్ రాంప్రసాద్, కాలనీ ప్రజలు తేలు నర్సింహులు, చందర్,పొన్నం పరమేష్,చింతల బిక్షపతి,శ్రీశైలం, అంబదాసు, క్రిష్ణ, భాస్కర్, ముత్తిలింగం, అశోక్, రాములు, రవి, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ మాదిగల వ్యతిరేకి..

### మాజీ డిప్యూటీ సీఎం డాక్టర్ రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ మాదిగల వ్యతిరేక పార్టీ అని స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఆవేదన కలిగించాయని, అలాంటి ప్రవర్తన అంగీకారయోగ్యం కాదని ఆయన మండిపడ్డారు. "మాదిగ జాతి అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అన్యాయాన్ని నిలదీస్తేనే అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పదవి లభించింది. ఆ సమయంలో పార్టీలకు అతీతంగా మాదిగ జాతి అంతా ఆనందం వ్యక్తం చేసింది. కానీ ఇప్పుడు వారిపై జరుగుతున్న అవమానం చాలా బాధాకరం" అని డాక్టర్ రాజయ్య పేర్కొన్నారు. అంతేకాక, మంత్రి వివేక్ వెంకట్ చేసిన వ్యాఖ్యలు కూడా మాదిగ సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయని ఆయన అన్నారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై ఒక అడ్వకేట్ సనాతన ధర్మం పేరుతో బూట్ చూపించడం పూర్తిగా అనాగరిక చర్య అని డాక్టర్ రాజయ్య అన్నారు. "దేశ రాజ్యాంగానికి గౌరవం ఇవ్వని ఇలాంటి చర్యలను తక్షణమే అరికట్టాలి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



# 'లోక' కళ్యాణి

'లోక' సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు ఉ|నితి| కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పకొచ్చింది.